---

పల్లవి :

నా హృదయం చలించి పోగానే నడకలు నేర్చుకుంది ఆకాశం

నా నయనం భ్రమించి పోగానే నవ్వులు రాల్చుకుంది మధుమాసం

చరణం:

తనలో తను నీడ చూసుకొని ...తననే తడిపి ఆరవేసుకొని

ఎదలో తనకు చోటు చాలదని పెదవిని చేరుకుంది దరహాసం (నా హృదయం )

చరణం:

వీచే గాలి పిలుపు గమనించి ...పూచే నేలేరుపు పరికించి

పెదవుల బాసలింక చాలునని పిడికిలి కోరుకుంది ఆవేశం (నా హృదయం )

చరణం:

బ్రతుకే ఆటలగ భావించి...పగలే కాగడాలు వెలిగించి

ఆఖరి జాములోన చితిలోన అశ్రువులేరుతోంది పరిహాసం (నా హృదయం )

చరణం:

ఎదురుగ ఎండమావి రమ్మన్నా ఇదిగో చేదబావి అంటున్నా

కదలని ఓ సినారే నిను చూసి కాలం మార్చుకుంది తనవేశం (నా హృదయం )

www.telugulyrics.org



Contributed By: Seena Naik